# ఆదర్శ గృహిణి

*** శ్రీ ముళ్లపూడి నరసరాజుగారు ***

"ఇంతకాలమూ కడుపులో పెట్టుకొని పెంచి, పెద్దదాన్ని జేసి, యిపుడు నీ చేతిలో పెట్టుతున్నా" అంటూ 'వీరాసామి' తన ఏకైక పుత్రికయగు 'అమ్మి'ని ధనసంపన్నుడైన, అల్లుడు 'సూరాయ'కు ధారాదత్తం చేశాడు.

ఆ నాటిరాత్రి బాజాభజంత్రీలతో, మేళ తాళాలతో, అతి శోభాయమానంగా, పురోహితుల ఆశీర్వచనాలతో, 'అమ్మన్న' 'సూరాయ'లకు వివాహము జరిగింది. –

వీరాసామి సంపన్న గృహస్థు! ఆ యూరికి పెద్ద కాపు కూడాను. అందువల్ల తన హోదాకులోటు రానీయకుండా అక్కడకొచ్చివున్న బ్రాహ్మణులకు తగినట్లు భూరి దక్షిణలిచ్చి పంపించాడు... అరుంధతీ నక్షత్ర చూపులతో సమాప్తమైంది నాయుడిగారింట్లో పెండ్లి...

మూడవరోజున ముసలిముత్తైదువుల వద్ద, కన్నతల్లి దండ్రి నుండి, దీవనలపొంది, భర్తవెను వెంట వెళ్లింది, అత్తవారింటికి... 'వీరాసామి' కూతురు. అసలు పేరు 'అమ్మన్న'! కాని, వారింట్లోనూ, ఊరిలోనూ, ముద్దుగా 'అమ్మి' అని పిలవటము పరిపాటైంది...

చిన్నతనమునుంచి, 'అమ్మి' చాల తెలివిగలపిల్ల. చురుకైనదికూడాను. అందానికి చెప్పవలసివస్తే ఆమె కామెయే సాటి...

వీరాసామి కాస్త ముసద్దీ వ్రాతగాడు. అప్పుడప్పుడు భారత రామాయణాది గ్రంథాలు చదివి, ఆ యూరిలో తన యీడుగలవాళ్లకు బోధపరుస్తూ వుండేవాడు.

తన తండ్రి పురాణము చదువుతున్నంత సేపూ, నలుగురితోపాటు 'అమ్మి'గూడా వచ్చి తన తండ్రి ప్రక్కను కూర్చొని వింటూవుండేది. అందుకే ఆమెకు సీతమ్మలాంటి గుణాలబ్బినాయని తన తండ్రి ఊరిలోని వారు మెచ్చుకొనేవారు... ఎన్నడైన పల్లెత్తుమాటగాని ఎవరిని అని ఎరుగదు. అసలు యింట్లోవుందో లేదో తెలీదు కూడాను...

ఎప్పుడైనా పొలానికి గట్రా పోవలసివస్తే, తనతల్లిని వెంటబెట్టుకొని వెళ్ళి చూసి వచ్చేది... లేనప్పుడు వచ్చీరాని అక్షర జ్ఞానాన్ని కూడ బలుక్కుంటూ, రామాయణాన్ని చదువుతుంటుంది. ఇది అమ్మి దినచర్య.

ఇంతలో యుక్తవయస్సు రాగానే, సంపన్న గృహస్థుయగు సూరాయకిచ్చి వివాహంచేసి, అత్తవారింటికి పంపించి వేశాడు...

ధనవంతుడు గదా, కూతురు సుఖపడుతుందని ఆశించాడు. కాని, ఎదుట వాని ప్రవర్తన యెట్టిదో, ఆలోచించకుండా, తొందరపడి పెండ్లి చేశాడు... వీరాసామికి అన్నీ మంచి గుణాలున్నాయి కాని, 'డబ్బు' మాట వినే సరికి, ఒడలు పులకరిస్తుంది. డబ్బువుంటే చాలును, సుఖపడవచ్చునంటాడు. ఏది ఏమైనా సరే... దానివల్ల వచ్చే సాధక బాధకాలు గుర్తించడు. ఆలోచించడు. ఆ ధనాశవల్లగదా గుణా గుణాల్ని చూడకుండా, కట్టబెట్టాడు! కాబట్టి, కూతురు భర్తతో అనుభవించుచున్న అవస్థలు తెలియరాకుండాపోతూంది... ఆమె ఏనాడైతే అత్తవారింటికి కాపరాని కొచ్చిందో, కొందఱి దుస్సహవాసము వల్ల, సూరాయ తండ్రితో వాదులాడి, తన భాగము తను తెచ్చుకొని, వేరింటి కాపరంబెట్టి, పనిపాటు చెయ్యకుండా, 'చెడిపోయిన దేవరాడిలా' ఊళ్ళోతిరుగుతుండేవాడు....

మునుపటికన్న స్నేహితులసంఖ్య హెచ్చింది. త్రాగుడు జాస్తి... ఇక వ్యభిచారము మాత్రము రాత్రింబవళ్లు లోటులేకుండా, సాగుతూంది. అంటగట్టిన మిత్రులందరూ ఎవరిమట్టుకువారు చల్లగా సమయానికి తప్పుకున్నారు.

ఫలానావూరు వెళ్లొస్తానని చెప్పి, అక్కడ మూడు రోజులుమాత్రం, పనివుందని, మిష పెట్టి, భార్యను నమ్మించి జాగ్రత్తగా వుండమనిచెప్పి, పోయి, వేశ్యయింట్లో, మూడు రోజులు మకాం వేశేవాడు.

లేతహృదయంగల ఆ అమాయకురాలు, నిజమేననినమ్మి 'సరేపల్లి జాగ్రత్తగారండని' వీధి గుమ్మందాకా, భర్తని సాగనంపి వచ్చేది....

తిరిగి యింటికి భర్త చేరుకునే దాకా రాత్రిం బవళ్లు ఒంటరిగా దిగులుతో కాలాన్ని గడుపుతుండేది 'అమ్మి'

ఇలా కొన్ని మాసాలు గడచినై...

వీధిలో ఎవ్వరూ లేకుండా చూసి, ప్రక్కయింటి కెదురుగావున్న పైపులో నీరుతెచ్చుకొనుటకు వస్తుపోతూ రావటము అలవాటు చిన్నమ్మికి.

కిటికీలోంచి తొంగిచూస్తూ వుండే వాడు, 'రౌడీ రామస్వామి. యీామె అపురూప సౌందర్యాన్ని, చూసి ముగ్ధుడౌతూ, గుటకలు మ్రింగుతూవుండేవాడు. రోజూ నీరు తెచ్చుకొనే సమయానికల్లా ఆమెనుచూడ్డానికని, కాచుకూర్చునేవాడు...

అమ్మి అతన్ని చూడకుండా, నిండిన బిందెను పట్టుకొని, లోనికిపోయి, తలుపులు బిడాయించు కొనేది, కనపడకుండా...

ఒకనాడు ఆమెతో మాట్లాడాలని బుద్ధిపుట్టి చరచరా లోపలినుంచి బయట పైపువద్దకొచ్చి, 'దాహమేస్తూంది' 'నీరు పోస్తావా' అని కల్పించుకొని ప్రశ్నించేవాడు...

రోజూ, ఉదయం మధ్యాహ్నం, అదే విధంగా అవీధంటాపోతూవుండే వాడు. ఆమెయింటి ముందర కొంచెం సేపు నుంచోని, లోనికిచూసి, ఈలవేసి, వచ్చీరానీ రౌడీపాటలు పాడుతూ ఫూరకేచూస్తూ, పోయేవాడు, ఆమె కనపడుతుందేమో, యని.

కాని, అమ్మి వీడికంట పడకుండా, వీధి తలుపు బిడాయించుకొని, లోనికి పోయేది. ఈ పిశాచాన్ని పారద్రోలమని భగవంతుని పదేపదే ప్రార్థిస్తూ, తన భర్తవచ్చేదాకా కళ్లుకాయలు కాచేటట్లు వేచివుండేది, ఒక్కర్తే ఆయింట్లో ఎంతరాత్రి వరకైనా...

మూడు రోజులలో తిరిగి వచ్చేస్తానన్న 'సూరాయ' వారంరోజులవరకూ రాక పోవడానికి గల కారణం ఏమైయుండవచ్చును. అమ్మికేమీ అర్థంకాకుండావుంది. అసలు ఒంటరి జీవితాన్ని గడపడము, అమ్మి కెన్నడూ అలవాటు లేనిపని... మామూలుగా పైపుకు వచ్చింది నీరు తెచ్చుకోవడానికి 'అమ్మి'!

అంతలో అక్కడున్న యిద్దరాడ వాళ్లీవిధంగా మాటలాడుకుంటున్నారు 'అమ్మిని' చూడ్డంతోనే,

ప్ర॥ సూరయ్యని చూశావా! ఎలా అయిపోయినాడో.

రెం॥ ఏం చేశాడు...

మొ॥ చేసేదేముంది? బంగారంలాంటి పెళ్ళాన్ని విడిచిపెట్టి, నిష్కారణంగా డబ్బును తగలేస్తూ, సానింట్లో పోషిస్తున్నాడు...



ఎవరు....తన భర్త—నవ్వుతూ ఉన్నాడు... నోటిలో సిగరెట్టు వుంది........

రం॥ ఏంటే, అప్పుడే అంతోదయ్యాడూ...? యీడి కేం చేటుగాలమే. కాకపోతే, నిన్నగాక మొన్న పెళ్లి అయిందోలేదో, పచ్చగా పండులాంటి పిల్లని నానా దుఃఖాలు పాలుచేసి, ఒంటరిగా విడిచిపెట్టి, అతడిష్టమొచ్చి నట్లు తిరుగుతున్నాడు... దానికితోడు, ఒళ్లుమరచి తాగు తాడట కూడాను...

వారాడుకొంటున్న మాటలు, అమ్మిచెవిలోపడినయ్... నిలువునా కూలి పోయింది. శరీరంలో చైతన్యం లేదు... "మోసం"... అని నిరుద్ధకంఠంతో లోనికి పోయి, మంచం మీద పండుకొని, ఏడ్వడము మొదలు పెట్టింది...

అమాయక హృదయంనిండా, వారాడిన మాటలు ప్రతి ధ్వనిస్తున్నయ్ - తన దుఃఖానికి మేరలేదు. ఇందుకోసమేనా తన భర్త వూరికి వెళ్లివస్తానని చెప్పి, తన్ను నమ్మించి, మోసం చేసి పోతూవుండేది! అతను వేశ్యల్ని మరిగాడా...? త్రాగుడు అలవాటైందా...? ఏమిటీ... తనభర్త... ఎంత మంచివాడు? ఇలా మారిపోయాడా... అందు కొరకేనా, యిన్నిరోజులూ యింటికి రాకుండా, కంటికి కనపడకుండా లోన యింత మాయనాటకం జరుగుతుందా...

రాత్రి 11 గం॥. చరచరా, మామూలుగా, ఏమో తెలియ నట్లుగా, దబదబా తలుపు బాదాడు 'సూరాయ'...

వెంటనే, తెలివి తెచ్చుకొని, తొందరగా పోయి, తలుపు తీసింది...

ఎవరు... తన భర్త... నవ్వుతూ వున్నాడు, నోటిలో సిగరెట్టువుంది...

"ఏం అలావున్నావ"ని ప్రశ్నిస్తూ, తనగదిలోనికి చక్కా పోయాడు... అతని ప్రవృత్తిని చూసి, అర్థం చేసుకో లేక పోయింది అమ్మి...

తన భర్తవున్న గదిలోనికి వెళ్లి, అతని చర్యనంతా తీక్షణంగా కనిపెడుతుంది...

తన భార్య తనను చూస్తున్నదని తెలుసుకొని, ఎక్కడ పసికడుతుందో యని జాగ్రత్తగా తిరుగుతున్నాడు...

"ఏం అమ్మీ, అలా చింపిరిగా వుత్తూ, పీలవంగా, కన పడుతున్నావ"ని, ఆమెను ద్వారం వద్ద నుంచున్న దానిని. తీసుకపోయి, మంచంపై కూర్చుండ బెట్టుకొని, ఆమె కళ్ల లోకిచూస్తూ ప్రశ్నించాడు...

ఆమె తలని నిమురుతూ, బుగ్గమీద చిన్నదెబ్బకొట్టాడు ఆమెను నవ్వించ బోతున్నాడు... కాని, ఏమి చేసినా, అలా అతని వైపుచూస్తూ అతని చర్యలని వీక్షిస్తుంది... సూరాయకు బాగా అనుమానం తట్టింది. "కొంపతీసి, యెవ్వ రైనా, యీమెతో చెప్ప లేదు గదా? నే చేస్తున్న దంతాను?... ఒకవేళ యీమెకిలా తెలిసివుంటుంది? తెలి యకపోతే, నన్నెందుకిలా పసికట్టుతుంది... ఎవడైవుం టాడో, యీ అమాయక హృదయంలో, అకారణంగా చిచ్చులేపినవాడు...? తనలో తనే బాధపడుతున్నాడు...

తన భర్త బాధ పడుతున్నాడని, తనతో చెప్పకుండా, తీవ్రమైన బాధననుభవిస్తున్నాడని, భర్త తనవేపు చూస్తున్న చూపులు, చేయుచున్న చేష్టలువలన గ్రహించుకొంది...

పోనీ, చేష్టలవల్లగాక పోయినా, లోతుకు పోయిన కండ్లు, చిక్కిన శరీరము, ఎరుపు జీరలతో వెలుగుతున్న కండ్లు చెప్పకనే చెప్పుతున్నయ్...

పాపము అమ్మి దుఃఖముపట్టలేక, ముఖముపై చేతులు పెట్టుకొని, భోరున ఏడ్చింది భర్తఒళ్లోపడి...

ఆమె యిలా యెందుకు దుఃఖించుచున్నదో, యిప్పుడు బాగా అర్థంచేసుకున్నాడు... కాని చేసేదేముంది... తన గుట్టూమట్టూ, ఎవరో చెప్పివుంటారు. నిస్సందేహంగా...

"ఈమెనేలా ఓదార్చడము?... ఒకవేళ సాని వారిండ్లకు పోలేదంటే, త్రాగుడు త్రాగలేదంటే, నమ్మదు నామాట... నమ్మేటట్లు నచ్చచెప్పినా వినదు"...

తన ఒళ్ళోపడివున్న అమ్మిని లేవనెత్తి, నవ్వుతూ, కన్నీటిచే నిండిన, కనుగవనుచూసి, చేత్తో ఆమె కన్నీళ్లనుతుడిచి "ఎందుకు ఏడుస్తున్నావ్...అమ్మీ" అని ప్రశ్నించాడు...

(సశేషము)

★